

కొండచిలువ వృక్షాన్ని వేసిన చుట్టి మొక్క నా ఋను రోజుల పాటు ప్రాణంతో నిలుచుంది. చిలువ మొక్కలు ఎక్కని వేరి తుంచి మొక్కను విడగొట్టలేదు. ఊపిరి లేని దానిలా విలవిలలాడిపోయింది. అలానే అయిపోయింది వాసుదేవరావు జీవితం.

బయట ఆయనలాగే ఉంటే ఈ స్థితికి వచ్చేవాడు కాదు. నలుగురి భుజాల మీద శవరూపంలో ఇంత త్వరగా సమాధి చేరుకునేవాడు కాదు . . . ఆదాయం తక్కువ, వ్యయం ఎక్కువ. కుటుంబాలకు విచిత్రమైన కోర్కెలు పుట్టుకొస్తుంటాయి. రూపాయి లాంటి లాటరీ టిక్కెట్టుకు లక్ష రూపాయలు అనూహ్యంగా వస్తే నో? అప్పులన్నీ తీరి పోతాయి. మెడలోకి నగలు, పెట్టె ప్రస్థాలు, అద్దె కొంపకు బదులు సొంత ఇల్లు, స్వంత కారు. ఆ ఊహాలో స్వర్గాన్ని సృష్టించుకున్న వాసుదేవరావు బతికున్న రోజుల్లో విపరీతంగా లాటరీ టిక్కెట్లు కొనేవాడు. కొని కొని విసుగెత్తి పోయాడు. పెద్ద బహుమతి అక్కర్లేదు కనీసం ఆఖరి బహుమతి ఏభై రూపాయలైనా రాలేదు. విపరీతమైన కోపంతో టిక్కెట్లన్నీ చింపి పొయ్యిలో వేశాడు. దీర్ఘాలోచనలో ఉన్న వాడికి బస్ కండక్టర్ సత్యనారాయణ గుర్తుకొచ్చాడు. ప్రతి

తీసుకువెళ్ళి నా తమ్ముడు పెరుగుతున్నాడు. ఇది నా మనసు కెంతో ఊరట కలిగి స్తోంది."

"తమరు చెప్పారని రోజూ స్కూలు వెళ్ళటం అతనికి బాగుంటుందని నాలు గైదు రోజులనుంచీ తీసుకు వెడుతున్నా నండీ."

"అవునే, ఉన్నవారి పిల్లలకు చాలని తీరింకో మాట ఎవ్వరూ శాంతి కలిగిస్తున్నావన్న మాట!"

కస్తూరి ఏమీ అనలేకపోయింది.

"ఎంతో శ్రీమంతో ఉండేవారు పిల్లలు. ఈ మధ్య నెల మంచి పడదాగా, ఉత్సాహంగా ఉన్నారు."

కస్తూరి మౌనంగా ఉండిపోయింది. ఆఫీసుకు బయలుదేరుతున్న రావుగారికి బూట్లు తుడిచి ఇచ్చింది కస్తూరి.

"బూట్ల పని అదీ నేను చూసు కుంటానమ్మా! ఏంటా, పిల్లల సంరక్షణ - ఇవి మాత్రం నువ్వు చూసుకో."

కస్తూరి ఏమీ అనలేకపోయింది. దేవుడిలాంటి రావుబాబుని మనసులోనే పొగుడుకుంది. "నే ఆఫీసుకు వెళ్ళొస్తాను" అని చెప్పి బయలుదేరబోతున్న రావుగారిని కస్తూరి— "బాబుగారూ!" అంది.

"ఏం, కస్తూరీ? ఏం కావాలేం?"

"మా తమ్ముడు పి. యు. సి. సెకెండ్‌కూడ పాసయ్యాడు. తమ బాంక్‌లో ఏ చిన్న ఉద్యోగమైనా సరే దయ చేయించండి. బ్రతికి పోతాం."

రావుగారు దీర్ఘంగా ఆలోచించారు.

"టైపిస్టు పోస్టు ఖాళీగా ఉంది. అందులో పని చేసిన రామారావు రిజైన్ చేసి వెళ్ళిపోయాడు. పరీక్షకు కూర్చోవటానికి అప్లికేషను పెట్టమను. నేను తక్కిన విషయాలు చూసుకుంటా."

కస్తూరి ఆనందానికి అంతు లేదు.

ఆ ఆనందం పక్షం రోజుల్లో నిజ రూపం దాల్చింది.

ప్రసాద్ బాంకులో టైపిస్టుగా నియమింపబడ్డాడు. భగవంతుడు తన కోర్కె మన్నించినందుకు కస్తూరి ఎన్నో మొక్కులు నెరవేర్చుకుంటానని దేవుళ్ళకు, దేవతలకు మొక్కుకుంది. ప్రసాద్, ఉద్యోగంలో చేరి నెల రోజులైంది. చెప్పిన పని జాగ్రత్తగా చేసుకు పోతున్నాడు. కాని, అంజనదానికీ కానిదానికీ తనమీద విరుచుకు పడుతున్న గౌరీశంకర మంటే చాలా భయంగా ఉంది. ఏది టైప్ చేసినా చాలా తప్పులు పట్టి చూపిస్తున్నాడు. ఆ వేళ చాలా కోపంతో వచ్చాడు గౌరీశంకర్, ప్రసాద్ సీటు దగ్గరకు.

"చూడబ్బాయ్! నువ్వింకా చిన్నవాడివి. తెలివితేటలు బొత్తిగా రావు. తెలియ నప్పుడు అడుగుతూండు. దాని వల్ల పరువు పోదు. ఆ పరువంటే గుర్తు కొస్తోంది. ఈ పోస్టు నాకు కావాలని అప్లైచేసి ప్రయత్నం చేశాను. కాని, అక్కయ్య నాకిది వెళ్ళ నివ్వ కాదేవ్."

ప్రసాద్ అవమానంతో ముడు చేసం కాగా. కస్తూరి తన తమ్ముని ఆఫీసులో ఎంతకీ తెలిసిపోయిందని బాధపడి పోతున్నాడు. ఇది మొదటి పరిచ్ఛేదంలో పడిపోయాడు. ఆ విషయం ఎంతో లేదు.

"ఏమైందో చెప్పు, ప్రసాద్? అమ్మ చూస్తే గడియలో క్షణంలో ఉంది. అసలేం జరిగిందో చెప్పు. చెప్పవు కదూ? అమ్మ మీద ఒట్టు. చెప్పి తీరాలి."

ప్రసాద్ ముఖంలో ఏడుపు గోచ రించింది.

"నా ప్రజ్ఞవల్లే నాకీ ఉద్యోగం వచ్చిందని ఈ వేళవరకూ అనుకుం టున్నా నక్కా."

"ఏ ప్రజ్ఞే, బాబూ! చదువుకున్నావు! ఇచ్చిన ప్రశ్న పత్రాన్ని చక్కగా వ్రాశావు. అది నీ ప్రజ్ఞే, బాబూ!"


కస్తూరి తల తిరిగిపోతోంది. ప్రసాద్ తనను అవమానించటం లేదు కదా అనుకుంటూ అవసాన దశలో ఉన్న తల్లికి సేవ చేస్తూ కండ్ల వెంబడి నీరు కారుస్తూంది. పిల్లలందరూ దగ్గర చేరారు. తల్లి బాధ, పిల్లల విద్యాభ్యాస ప్రయత్నాలు, ప్రసాద్ అలోలా అన్న మాటలు — అన్ని గుండెలో కూర్చున్నట్టుంది కస్తూరికి.

"బాబూ, ప్రసాద్! అమ్మ పరిస్థితి క్షణంలో ఉన్నట్టుంది. కొద్దిగా ఎంగిలి పడి లే, బాబూ!"

"నేను కడుపునిండుగా ఆఫీసులోనే తిన్నా నక్కా! ఆ నిండు ఎవరికొస్తుంది, నాలాంటి అదృష్టవంతుడికి తప్ప?"

కస్తూరి ఘొల్లున ఏడుస్తూ "రేపట్నుంచి అక్కడి పనికి పోనులే, ప్రసాద్" అంది. ప్రసాద్ మనసు ఎంతో తేలికైన ట్టయింది. గౌరవంగా, గర్వంగా ఉద్యోగం చేసుకోవటానికి అవకాశం కల్పించిన కస్తూరిని మనసులో అభినందించాడు. అదే చాలని అనుకుంటున్న ప్రసాద్‌కు ఇల్లు, చెల్లాయిలు, తమ్ముళ్ళు మోయలేని భారంలా కనిపిస్తున్నారు.

'నీళ్ళందరినీ చూస్తూ కూర్చుంటే నీ భవిష్యత్తు, నీ సౌఖ్యం, నీ ఆనందం ఎవరు చూస్తారు?' అంతరాత్మ హిత బోధ చేస్తోంది. లోపల కలుసుకుని వాళ్ళమ్మాయి విషయం చెప్పిన కాబోయే మామగారు, వాళ్ళిచ్చేబోయే కట్నాలు, కానుకలు, అమ్మాయి అందచందాలు, శాంతి ఆశ్రమతీరంలో మామగారి ఖాళీ స్థలం, దానితో తనకు బాంక్ వాళ్ళిచ్చే బిల్డింగ్ అడ్వాన్సుతో కట్టించబోయే చక్కని భవంతి ... ఊహాపథంలో చిత్రించుకుంటున్నాడు.



శాంతమ్మ ప్రాణవాయువు ఆ అనంత విశ్వంలో కలిసిపోతున్న క్షణాలు. అందరూ ఏడుస్తున్నారు. ప్రసాద్ బాధతో తల వాల్చాడు. అందరి దృష్టి వాసుదేవరావు రాక గురించే.

"చూడండి, వాసుదేవరావు గారిల్లిదేనా? పేకాటలో పట్టుబడి పోలీస్ స్టేషన్‌లో ఉన్నారు. ఇరవై రూపాయలు, కారేజీ నిండా అన్నం, రాత్రి ఫుల్ పాంట్‌తో పడుకోవటం కష్టమని పంచ కూడా పంపించమన్నారు. ఇవి తెచ్చినందుకుగాను నన్ను అయిదు రూపాయలు అడిగి పుచ్చుకో మన్నారు."

కబురు తెచ్చిన ఆసామీని చూసి పిల్లలందరూ వలవల ఏడ్చారు. తల్లి దహన క్రియలకని ఉంచిన డబ్బు ఆ వచ్చిన వ్యక్తితో పంపింది కస్తూరి. వాసుదేవరావు రాకముందే శాంతమ్మ కన్ను మూసింది.

రోజులు గడుస్తున్నాయి. ప్రసాద్ రెక్కలు సవరించుకుంటున్నాడు. ఎగిరి పోవటానికి విశ్వ ప్రయత్నం చేస్తు న్నాడు. భవిష్యత్తు తీర్చి దిద్దుకుందా మని బంగారు కలలు కంటున్నాడు. ఆ బంగారు కలల ముందు కస్తూరి,



తోడబుట్టిన వారు రోతగా కనుపిస్తున్నారు.

"అక్కడ మానేశాను. రావుగారు కబురుచేస్తున్నారు. కాని, క్షయ చిహ్నాలు కనుపించాయి. పిల్లల దగ్గ రుండటం వాళ్ళ ఆరోగ్యాని కంత మంచిది కాదు. క్షమించండి బాబుగారూ అని కబురు చేశాను. ఆ కారణం చెప్పకుండా నీ మంచే మానేశానని చెపితే నా మీద కక్ష తీర్చుకోవచ్చు."

"మంచి పని చేశావక్కా! ఊపిరి ధైర్యంగా పీల్చుకో గలుగుతున్నాను. వంట కానట్టుంది. నే గంట ముందుగా ఆఫీసుకు బయలుదేరాలి. లోపలో టైలర్ కిచ్చిన టెరిలీన్ షర్టు, ట్రౌజర్ తీసుకోవాలి. రెండిటికీ రెండు వందల రూపాయలైంది. అయితేనేం? మన్నిక ఎక్కువ. విలువ పెరుగుతుంది."

"ఖరీదైన ఒట్టలు — చాలాకాలం మన్నుతాయి. రావుగా రబ్బాయి రఘుబాబు గారి దగ్గర ఎన్ని రకాల ఒట్టలు!"

"అబ్బ! మళ్ళీ వాళ్ళసంగతి ఎత్తకు."

"అలాగే, బాబూ!" నవ్వుతూనే సమాధాన మిచ్చింది కస్తూరి.

వాసుదేవరావు ఎగిరి గంతేశాడు. తాను కట్టిన బ్రాకెట్ వచ్చింది. పదహారు వందల రూపాయలు రావలసి ఉంది. త్వరగా ఇమ్మని ఉబలాటం పోటంతో ఆ కిళ్ళీ కొట్టు వాడు దబాయిస్తున్నాడని మరో కొట్టుకి తీసుకువెళ్ళి తన్నలో చిత్తుగా తాగించి కాలువలో పెట్టి పోయాడు. మరునాడు వాసుదేవరావు పిచ్చెత్తిన ట్టయిపోయాడు. తనకు రావలసిన డబ్బు రాకపోగా చిత్తుగా దెబ్బలు తిన్నానని వీధుల్లో తిరుగుతున్నాడు. ఎన్నో చోట్ల బస్సుల క్రింద పడబోయాడు. కస్తూరి భ్రాంతిగా తమ్ముడిని పిలిచి పెట్టింది.

"పాపం! ఆ పాప్ప పరిస్థితి చాలా హీనంగా ఉందమ్మా!" అని విచలితై గా అంటే "ఎంతో అంతో చెడితే పని చేస్తున్నవాళ్ళ ప్రాణాలు కూడానమ్మా! తనకు బాధ, వాళ్ళకు బాధ. ఎంత త్వరగా పోతే అంత మంచిది" అనేది.

"ఎటో పోయాడు. ఎప్పుడైనా పోవచ్చేమో! ఇంటి దగ్గర పనిపోతే నా వాళ్ళం... [illegible] ఏ లారీ క్రింద పడి చచ్చినా వాళ్ళే తీసుకు పోతారు హాస్పిటల్‌కు. అక్కడి నుంచి వాళ్ళే పంపేస్తారు" అన్నాడు ప్రసాద్.

"అక్కా! జ్ఞాననికేతన్ స్కూల్లో కదూ చేశావు?"

"అవును, బాబూ! రెండో తరగతి పిల్లలకు చదువు చెప్పటం. ఎనభై రూపాయలు ఇస్తారు."

"దానిని మాలేజ్ చేస్తున్న ప్రిన్సిపల్ సుకుమార్ చరిత్ర నీకు తెలియకున్నది. రమాదేవి అన్న టీచర్ బ్రతుకులో నిప్పు పోసి అటు భర్తకు కాకుండా, ఇటు నీడకి కాకుండా చేశాడు, పాపం! ఈ వేళో, రేపో హాస్పిటల్‌లో పురుడు పోసుకోబోతోంది."

కస్తూరి ఏమీ అనలేక — "ఏమ్చేం చెయ్యమంటావో చెప్పు, ప్రసాద్" అంది

"వాడి విషవలయంలో చిక్కుకోక ముందే తప్పుకో, అక్కా!"


ప్రసాద్ వెళ్ళిపోయాడు గాని ఆశ్రమ తీరానికి. కాబోయే అత్తమామల ఆదరణ, భార్య కోటి వెలుగాపులు, బ్యాంక్ వాళ్ళు భవంతి నిర్మాణానికి తన కీయబోయే ఋణం, పక్కా వాటా అద్దె కీయటం, అద్దె డబ్బుతో అనతికాలంలో శాంతి ఆశ్రమ తీరమంటా పోవగలనన్న ధైర్యంతో తీయని కలలు కంటున్నాడు ప్రసాద్.

"డాక్టర్ ఆనంద్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో ఆయాగా చేరావన్న మాట! డాక్టర్ అందగాడు. అదివాళ్ళ వైపు అదోలా చూస్తాడు. పెళ్ళి కాలేదు. పై పెచ్చు నిన్నక్కడి నుంచి వెళ్ళిపో నీయకుండా కార్లో ఇక్కడి వరకూ తీసుకు వస్తున్నాడు. నే నాయన ఇంటి కెదురుగా ఉండటం చేత రోజూ ఈ దృశ్యం చూడవలసి వస్తూంది. ఇది నా కెంత అవమానం, అక్కా!"

కస్తూరి ఏమీ అనలేదు.

ఏమిటి గత్యంతరం? ఎలా బ్రతకటం? తాను కుర్చీలో ఫంకా కింద ఉద్యోగం చేస్తుంటే, నేను రావుగారింట్లో వంటచేయుటం, వాకిట్లో ముగ్గు పెట్టడం తన కిష్టంలేకపోయింది. జ్ఞాననికేతన్ స్కూలు పనికి రాలేదు. డాక్టర్ ఆనంద్ అర్ధాంగిగా ఉండటం చేత ఆయన


రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మొదుళ్ళ వల్ల అవమాను భరించండి లేక...



## ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడి చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమ ములను క్రీముతో తీసి వేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




**ఎన్ ఫ్రెంచ్** హెయిర్ రిమూవర్

అనవసరమైన రోమముల నుండి విముక్తికి వాంఛనీయమైన క్రీమ్

రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.

Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.

126 HR 242 Tel


కొన్నాళ్ళు కూడా కూడదంటున్నాడు తమ్ముడు. ఏ నిర్ణయానికి రాలేక పోయింది కస్తూరి. సరళ కస్తూరిని ప్రశ్నార్థకంగా చూసింది.

"బాగున్నావా, కస్తూరీ? రావుగారింటిలో పని మానినందు కాయన చాలా బాధపడుతున్నారు. ఆరోగ్యం బాగులేనిది అక్కడక్కడ పనిచేసుకుని బ్రతకడమేమి టని అన్నారు. నీ సంరక్షణలో పిల్లలెంతో సరదాగా ఉండేవారని అంటుంటారు. ఆయన బాధంతా, ఆలోచన ఆ పిల్లల గురించే.

ఇంతకూ ఎందుకు ఆ ఇల్లు విడిచి పెట్టావో నాతో చెప్పు, కస్తూరీ. మనసు విప్పి మాట్లాడు."

"రావుగారి దయవలన తమ్ముడికి ఉద్యోగం లభించింది. నాలుగు డబ్బులు కళ్ళ చూశాక ప్రసాద్ నే నక్కడ ఊడిగం చేయటం ఇష్టం లేదన్నాడు. అనారోగ్యం పేరు మీద తప్పుకున్నాను. స్కూలుపని మానుకున్నాను. నర్సింగ్‌హోమ్ పనికూడా కూడదంటున్నాడు. వాడా ఈ సంసారాన్ని మోయలేనంటున్నాడు. నన్ను కష్టపడి వాళ్ళను పెంచనీయటం లేదు."

సరళ దీర్ఘంగా ఆలోచించింది. కస్తూరి చెవిలో ఏదో చెప్పింది. కస్తూరి విభ్రాంతిపోయింది. తమ్ముడి మనసు గాయపరిచే ఈ విషయం ఎలా చెప్పటం? చెపితే ఎంత బాధ పడతాడు? వాడి దృష్టిలో తాను ... ఇంతకన్నా గత్యంతరం లేదేమో?

రోజులు భారంగా గడుస్తున్నాయి. ప్రసాద్ కోర్కె నెరవేరలేదు. తండ్రి అనుకున్నట్టు ఏ లారీ కిందో, కారుకిందో పడి చావలేదు. తాగుడు ఎక్కువై ఊపిరితిత్తుల జబ్బుతోను, కట్టిన బ్రాకెట్లు రావటం లేదన్న బాధతోను, రాగా రాగా వచ్చిన బ్రాకెట్ డబ్బు కళ్ళి కొట్టు వాడు వచ్చి అబద్ధం చెప్పి ఎగవేశా డన్న విచారంతోను తనువు చాలించాడు. అందుకనే ఈనాడు వాసుదేవరావు నలుగురి సహాయంతో శ్మశానానికి ప్రయాణం కట్టాడు. ప్రసాద్ మనసు మనసులో లేదు. తండ్రి శవం ముందు తాను పువ్వులు చల్లుతూ నడవాలి. ఇటు, అటు శవాన్ని చూడటానికి చేరిన ఊరివా రందరూ తండ్రి చరిత్రను ఏకరువు పెట్టటం ... ఈ అవమానాన్ని ఎలా భరించటం? ప్రసాద్ మనసులో సాను భూతి లేదు. వంద రూపాయలు అక్క చేతిలో పెట్టి దహన క్రియలు జరపమని చెప్పి శాంతి ఆశ్రమ తీరానికి జారుకున్నాడు. తలో మాట చెప్పుకున్నారు. ఎవ రేమనుకున్నా కస్తూరికి తప్పదు. తెంపునాటితో కొరివి పెట్టించింది తండ్రికి.

శ్రీకరదినానికి వచ్చిన సరళతో అంది కస్తూరి: "అమ్మా నాన్నా పోయినా నా కెంతో సంతోషంగా ఉంది, సరళా! నన్ను నేను పోషించుకోలేని రోజులు. నాన్న నెట్లా చూడటం?" శోకంగా మాట్లాడి వెక్కి వెక్కి ఏడ్చింది. ఆ ఏడుపులో అన్ని బాధలూ ఇమిడి ఉన్నాయి. సరళ కస్తూరిని ఓదార్చ టానికి విఫల ప్రయత్నం చేసింది.

"సమాధిలో ఎంత ప్రశాంతత ఉంటుంది, సరళా! ఏ డాక్టరూ నయం చేయలేని అమ్మ ఉబ్బసం క్షణంలో మటుమాయమై పోయింది. నాన్నకు డబ్బు లేదన్న చింతా, బ్రాకెట్ల పిచ్చీ ఒక్కటే లే దిప్పుడు. కుటుంబమంతా ఎదురుతిరిగినా ఆయన మానలేదు. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం సమాధి. అది నా కందుబాటులో ఉంటే నే నెంత అదృష్టవంతురాలిని, సరళా!"

సరళ కస్తూరి నోరు మూసి వారించింది. అట్లాంటి అపశకునపు మాటలు అనవద్దంది. "నువ్వు సాధించలేనిది బ్రతికి సాధించాలి, కస్తూరీ! మళ్ళీ రావుగారింటికి రాకూడదూ?"

"ప్రసాద్ ఒప్పుకోడుగా! నా ఆఫీసులో కుర్చీలో కూర్చుని గుమాస్తా పని చేస్తూంటే, నేను వాళ్ళ యజమాని ఇంట్లో నౌకరీ చేసి పొట్ట పోషించుకోవ టం వాడి కేమాత్రం ఇష్టం లేదు. నా అనంతరం వాడి తోడబుట్టినవాళ్ళు రోడ్లమీద అడుక్కు తింటూంటే కాఫీహోటళ్ళలో చిప్పలు కడుగుతూంటే చూసి భరించగలడా? ఏడు కపోయి వాడు. వాళ్ళను ప్రేమతో పిలిచి విషం పెట్టి చంపుతాడు."

సరళ కస్తూరిని వారించింది ఆవేశ పడవద్దని.

"రెండు రోజు లాగు, కస్తూరీ! ప్రసాద్‌ని నీవూ, నేనూ కలుసుకుని అన్ని విషయాలూ మాట్లాడదాం. అంత వరకూ ఏ అఘాయిత్యం చెయ్యనని నాకు ఒట్టు పెట్టాలి" అని బలవంతంగా ఒట్టు పెట్టించుకుంది.

సరళ, కస్తూరి ఆఫీస్‌లో ఒంటరిగా కూర్చుని ఏదో ఆలోచనలో ఉన్న ప్రసాద్‌ని కలుసుకున్నారు. ప్రసాద్ కుటుంబ బాధ్యత మోయలేనంటున్నాడు. అప్పులు ఇవలే తీర్చలేనంటున్నాడు.

"బాబూ, ప్రసాద్! మీ కుటుంబం —మా ఇష్టం మీది. అయినా, కస్తూరీ, నేనూ చదువుకున్నాం. దానికి మాట సాయమైనా చేయాలనే సదుద్దేశంతో వచ్చి నిన్ను కలుసుకుని చెప్తున్నాను."

ప్రసాద్ మొండిపట్టు పట్టాడు. కాఫీ పూర్తిగా గడిపారు. సరళ సహనం కోల్పోయింది.

"నీ బాంక్ ఉద్యోగం ఎలా సంపాదించుకో గలిగావో కాస్త చెప్పకూడదూ, ప్రసాద్!"

"నేను క్వైక్ పరీక్ష పాసయ్యాను. ఒక్కసారే రాసినా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడనయ్యాను."

"నీ తెలివితేటలు చూసి ఎవరూ ఇవ్వలేదు, ప్రసాద్, నీ కా ఉద్యోగం. మా కస్తూరి అందచందాలు చూసి రావుగా రిచ్చారు."

"సరళా!" గట్టిగా అరిచాడు ప్రసాద్. పిడికిలి బిగించి పళ్ళు పటపట కొరుకుతున్నాడు.

కస్తూరి వెక్కి వెక్కి ఏడుస్తూ సరళను వారించబోయింది. సరళ కోపంతో — "ఇట్లాంటి మూర్ఖుం కళ్ళు తెరవాలంటే అసలు విషయం చెప్పాలి, కస్తూరీ. వేలు లంచం పెట్టినా రాని బాంక్ ఉద్యోగం నీ కవలీలగా వచ్చిందంటే నీ ప్రజ్ఞ కాదు, ప్రసాద్! రావుగారికి భార్య లేదు. కస్తూరి తప్పటడుగు వేసి నీ కా ఉద్యోగ భిక్ష పెట్టింది" అంది.

కస్తూరి ముఖం చేతులతో కప్పుకుని ఏడుస్తోంది. ప్రసాద్ మాటల్లా చీకటి అలుముకుంది. తన అక్క తన కోసం తప్పటడుగులు వేసి తన భవిష్యత్తు ఉజ్జ్వలం చేసిందన్నమాట! ముఖ్యాస్తితో ఇంటిలోన పట్టాడు.

వారం రోజులు గడిచాయి.

ప్రసాద్ దెబ్బతిన్న పులిలా అయిపోయాడు. తన ప్రతిభ, తన విలువ ఇంతేనా అని వాపోయాడు. ఇన్నాళ్ళూ తాను బాంక్ మేనేజర్ ఎదుట తలెత్తుకు తిరగగలిగాడు గాని, సరళ చెప్పిన మాటలు విన్న తరవాత ప్రసాద్ తలెత్తలేక పోతున్నాడు. కస్తూరి తన ప్రతుకును అవహేళన చేస్తూ నవ్వుతున్నట్టు బాధ పడుతున్నాడు.

రావుగారుకూడా వారం రోజుల నుంచీ విచారంగా ఉన్నారు. మనసు వాళ్ళు పనిలో చేరి సక్రమంగా చేయలేక పోతున్నారు. చేతికందిన పుస్తకం తెరిచి చూస్తూ పోతున్నారు. కాస్త వయసులో ఉన్న వారైతే తన వైపు మోహంగా చూస్తున్నారు. మగవాళ్ళకంటే ఎడంగా పెద్దమ్మాయి వయసులో ఉంది. కస్తూరి కొద్ది నెలలే చేసినా, పిల్లలు ఎంతో సంతోషంగా ఉన్నారు. దైవ ప్రార్థన చేయించేది. మనిషి మనసు ఎంతో నిర్మలంగా ఉంచుకునేది. అనారోగ్య కారణంగా పని నుంచి తప్పుకున్నానంది. కాని, చాలా చోట్ల పనిలో చేరింది. ఇప్పుడు ఆనంద్ నర్సింగ్‌హోమ్‌లో ఉంది. కారణం? ప్రసాద్ అయి ఉండాలి. ప్రసాద్! మరల కస్తూరిని పిలిపించండి, నాన్నగారూ అన్న చిన్నమ్మాయి మాటలు చెవుల్లో మ్రోగుతున్నాయి.

"ప్రసాద్! కస్తూరి మళ్ళీ మా ఇంటిలో చేరే బాధ్యత నువ్వు స్వీకరించాలి."

ప్రసాద్ తల దించుకున్నాడు. కస్తూరి రావుగారితో మాట్లాడుతున్నట్టు, ఆయన కౌగిలిలో ఒదిగిపోతున్నట్టు మనసు ఎడిపోతున్నాడు.

"పిల్లలు మళ్ళీ పేచీపెడుతున్నారు."

ప్రసాద్ సమాధానం చెప్పలేదు. కస్తూరి పని మాని తప్పుకోవటానికి ప్రసాదే కారణమని రావుగారు ఊహించగలిగారు.

"నువ్వు ఉద్యోగంలో చేరి ఎన్ని నెలలైంది? నెలకు ఒక రోజు జీతం రావటం లేదు గుర్తుందా?"

ప్రసాద్ గభీమని తల పైకెత్తాడు

"అంటే, నీ ఉద్యోగం నా దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉందన్న మాట! ఈ క్షణం నీ ఉద్యోగం నుంచి తప్పించగలను."

ప్రసాద్ వణికిపోతున్నాడు. ఓటమి లేని తన జీవితం, కాబోయే భార్య, అత్తమామల దగ్గర తన బ్రతుకు, ఉద్యోగంతో లేనివాడికి సంఘంలో లభించే గౌరవం ..

"నిర్ణయించుకున్నావా, లేదా?" అతి మెల్లగా అడిగారు.

"ఎప్పుచెప్పి తీసుకు వస్తాను, సార్!"

"ఎప్పుచెప్పటం కాదు. రేపు ఈ వేళకు తీసుకు రావాలి."

"అలాగే, సార్!" నమస్కారం చేసి మెట్లు దిగి వస్తున్నాడు.

ఆత్మహత్య చేసుకున్నా ప్రాణం పోయినట్టు ఉంది ప్రసాద్ అవస్థ. ఉద్యోగం నిలబెట్టుకోవాలంటే అక్కయ్యను మళ్ళీ తీసుకువచ్చి రావుగారి చేతిలో పెట్టాలన్నమాట! మనసు పీకుతూంది. చిత్రహింసలకు గురౌతున్నాడు. అక్కను యాచించటానికి మెల్లిగా బయలుదేరినాడు కస్తూరి కుక్కి మంచం మీద పడుకుంది. నీరసంగా ఉంది. వారం రోజుల క్రితం జరిగిన సంఘటనలే గుర్తుకొచ్చి గుండెను పిండుతున్నాయి. తోడబుట్టినవాడు ప్రసాద్ ముఖం మరి చూసే అవకాశం లేదనుకుంటూండగా, ప్రసాద్ వచ్చి కస్తూరి పక్కన కూర్చున్నాడు. కస్తూరి—"వచ్చావా, బాబూ! రా! ఇలా వచ్చి కూర్చో" అని అనలేకపోయింది. సరళ పెట్టిన చీవాట్లకు ప్రసాద్ మనసు కరిగి, మనసు మార్చుకుని వచ్చాడని అనుకుంది. తనకు, తక్కిన పిల్లలకు ఆశ్రయం లభిస్తుందనుకుంది. చిన్న పిల్లలు పక్కల నుంచి బితుకు బితుకుమని చూస్తున్నారు.

"రావుగారింటికి మామూలుగా పనికి పో, అక్కా!"

కస్తూరి తడబడిపోయింది. మాట్లాడుతున్నది ప్రసాదేనా అని చూసింది. ఏ పరిస్థితుల్లో ప్రసాద్ ఇట్లా మాట్లాడుతున్నదీ తెలుసుకోలేక పోయింది. ఏం చెప్పాలో నిర్ణయించుకోలేక పక్కగా పోయింది.

తమ్ముడికి, చెల్లాయిలకు చేతిలో డబ్బులు పెట్టి ప్రసాద్— "రేపు ఆదివారం — రావుగారింటి దగ్గరేగా ఉంటారు. . . నే వచ్చి నిన్ను తీసుకు వెళతాను. ఉదయం ఏడు గంటలకు సిద్ధంగా ఉండు" అని చెప్పి వెళ్ళి పోయాడు.

కస్తూరి అయోమయ స్థితిలో పడింది సరళ ప్రసాద్‌ని అన్న మాటలు గుర్తుకు తెచ్చుకుంటూంది. ముఖమే చూడలేని పరిస్థితుల్లో ఉన్న తాను ప్రసాద్ తోనే రావు గారింటికి తిరిగి వెళ్ళటం! రోజూ తమ్ముడి దృష్టిలో తాను కులటగా చిత్రించబడుతుంటుంది కదా! అదీ జీవితమేనా? చూసి చూసి సంతోషంగా నవ్వటానికి నోచుకోలేక తాను రాత్రింబగళ్ళు రావుగారింట పని చెయ్యగలదా? బ్రతికి సాధించలేనిది సాధించాలి. శాశ్వతంగా తనకు శాంతి కావాలి. తెల్లవారితే మమత, అనురాగం జీవితం మీద ఆశ పుట్టుకొస్తాయి అందుకనే ఎవరికీ అందనంత అనంత దూరం ఆత్మనొంపి, దేవుని ఆరాధనా సమాధిలో స్థానం కల్పించుకుంది రావుగారి భార్య సరసన సంతానాన్ని కలిగించుకొని. ★

